REG No' M. 2185

EG. No. N 45

The First Telgu Bi-weekly in Andhra Desa, The only Telugu News Paper for H E H The Nizam's Dominions, (Hyderabad Dn)

# గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపఁబడును

హైదరాబాదు—దక్కను

10312

# GOLKONDA PATRIKA.

సంపుటము ౪ | ప్రమోదూతనామ సంవత్సర జ్యేష్ఠ శు॥ ౪ శనివారము (31—5—30 | సంచిక ౭

## ప్రకటన.

31 హైద్రాబాదు రెడ్డి హాస్టల్ విద్యార్థి వేతనములు

"ప్రస్తుతము వేతనములు పొందువారికి ముందు పొందగోరు విద్యార్థులకు సూచన"

కమిటీ తీర్మానము ప్రకారము ప్రతి సంవత్సరము వేతనములకై మొదటి మారి ఉర్దూ మాస ౧౫ తేదీలోగ రెండవమారి ౫ తేదిలోపల దరఖాస్తులు కార్యదర్శి పేరట పంపవలయును ఇట్టి వేతనము ఒక సంవత్సరము నకు లేక ఆరు మాసముల కొరకివ్వబడును. రెండవసారి కావలయునన్న తిరిగి పై చెప్పిన తేదులలో దరఖాస్తుల నంపుకోవలయును. పై తారీఖులు గాక ఇతర తారీఖులలో దరఖాస్తుల నంపిన అవి తీసుకొనబడవు. దరఖాస్తు ఫారములు రెడ్డి హాస్టలు సూపరింటెండెంటు వద్ద దొరకును.

నరసింహా రెడ్డి
For రెడ్డి హాస్టల్ కార్యదర్శి.

# ఆంధ్ర దేశ వార్తలు

## పండ్రెండు కొలది జనులకు కఠిన శిక్షలు

## సత్యాగ్రహము ముదిరి పోవుట

ఆంధ్ర పత్రికలనుండి ధరావత్తు కోరబడుట

### చెన్నపురి సత్యాగ్రహము

శ్రీ బులుసు రామజోగరావుగారికి ౬ నెలలు కఠినశిక్ష

తక్కినపదుగురు సత్యాగ్రహులకు 3 మాసములు కఠినశిక్ష

"ముద్దాయి గాంధిమహాత్ముని సాక్షిగ రప్పింప గోరుట"

#### సత్యాగ్రహులు శిక్షలు

౧ శ్రీ పాదపూడి రామమోహనరావుగారు
౨ ,, చింతపల్లి రామజోగిగారు
౩ ,, పి నరసింహమూర్తిగారు
౪ ,, గోపాల శర్మగారు
౫ ,, దల్లా నరసింగరావుగారు
౬ ,, దుర్భా వెంకటాద్రిగారు
౭ ,, టి రామచంద్రరావుగారు
౮ ,, షేకు ఇమాంగారు
౯ ,, జి. సుదర్శన బాలసుబ్బరామదాసుగారు
౧౦ యం బుచ్చిబాబుగారు

ఈ పదుగురకు 3 మాసములు కఠినశిక్ష

౧౧ శ్రీ బులుసు రామజోగరావుగారు

వీరికి ౬ నెలలు కఠినశిక్ష

నేను ఎగ్మూరు పోలీసు కోర్టునందు శ్రీ ఎ కోరసామి ముదలియారుగారు చెన్నపురియందు ౧౪౪ వ సెక్షను శాసనోల్లంఘన మొనరించిన శ్రీ గర్భా వెంకటాద్రి, పి రామమోహనరావు ప్రభృతులకు పదుగురు 3 నెలలు కఠినశిక్షయున్ను శ్రీ బులుసు రామజోగరావుగారికి ౬ మాసములు కఠినశిక్షయు విధించిరి

విచారణ ప్రారంభమయినతోడనే మేజస్ట్రేటుగారు ముద్దాయిలను ఏమైన ప్రశ్నలడిగెదరా యని యడుగగ ముద్దాయిలందరును ప్రశ్నలడుగ దలంచలేదనిరి

శ్రీ బులుసు రామజోగరావుగారు మాత్రము తాము లిఖితపూర్వకముగా మాత్రలము గావించెదమనిరి

##### గాంధిమహాత్మునకు నాసాక్షి

మేజస్ట్రేటు ముద్దాయితరఫు సాక్షులెవ్వరైన గలరా యని యడిగిరి శ్రీ రామజోగరావు గారు తమకు గాంధిమహాత్ముడు సాక్షియని పల్కిరి

మేజస్ట్రేటు — మహాత్మ గాంధిని యిప్పుడు ఎక్కడ పిలిపించుమందురు?

శ్రీ బుచ్చిబాబు — వారిని రప్పించినచో మిగుల సంతసించెదను

మేజస్ట్రేటు — ఈ కేసులో మహాత్మగాంధిగారు సాక్షిగా యిచ్చుటకు రప్పించుట అనావశ్యకమని తలచుచున్నాను అని నిర్ణయ మొసంగిరి

శ్రీ రామజోగరావుగారు లిఖిత పూర్వకముగు వాఙ్మూలమును చదువుచు ,,భగవంతుని దృష్టియందు మానవులెల్లరు సమానులని ప్రకృతి న్యాయమును మానవనాశకమైన శాసనాధికారము లేదనియు అందుచే ఈ ప్రభుత్వమును నిర్బంధత్వముగా గమనించుట లేదనియు, అహింసావ్రతం జేసి తాము ధిక్కారమనుట చెప్పుట న్యాయమనియు'' పలికిరి.

##### తీర్పు

పిదప మేజస్ట్రేటుగారు తీర్పు జెప్పుచు ౧౪౪ వ సెక్షను ఐ పి. క్రింద ౧ మొదలు ౧౦ వరకు పదుగురు ముద్దాయిలకు 3 మాసముల కఠినశిక్షయును, శ్రీ బులుసు రామజోగరావు గారికి ఐ పి సి ౧౧౭ సెక్షను క్రింద ౬ మాసములు కఠినశిక్షయు విధించిరి

ముద్దాయిలు తామే తరగతియందు చేర్చబడినదియు తెలిసికొనగోరగా మేజస్ట్రేటు తాను ముద్దాయిల అంతస్తును విచారించి తెలిసికొంటేనే మనియు, ఈ తీరువులందు వ్రాసెదమని తెల్పిరి. ముద్దాయిలు భోజనము చేయుటకు మేజస్ట్రేటు గారనుమతి నొసంగిరి డిగ్రీటరు శ్రీ ఇ. కృష్ణయ్యరుగారు కోవరం నుండిరి.

### నెల్లూరి నాయకులకు శిక్ష

శ్రీయుతులు బొమ్మా
శేషురెడ్డి, బెజవాడ
గోపాలరెడ్డి, రేబూరి
సుబ్బరామరెడ్డి, దుప్పూరి
బలరామరెడ్డి గార్లకు

చెరి మూడు నెలలు శిక్ష వేయబడుట

నెల్లూరు, మే ౨౭ — జిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షులగు శ్రీయుత బొమ్మా శేషురెడ్డి బెజవాడ గోపాలరెడ్డి, రేబూరి సుబ్బరామరెడ్డి దుప్పూరు బలరామరెడ్డిగార్ల కేసు విచారణ నిన్న గూడూరులో జరిగెను. ౧౭ కోడు ౧౦౭ ౧౪౩ ఉ॥ చ॥ ౨౪ సెక్షనుల నేరములు మోపబడెను.

నాయకులు క్షమాపణ మిచ్చుట కొప్పుకొనలేదు. విచారణలో పాల్గొనలేదు. అటుపిమ్మట చెరి 3 మూడు నెలల విడిశిక్షయు రు ౫౦౦ల జరిమానాయు విధింపబడెను. జరిమానా చెల్లించని యెడల మరియొక నెల శిక్ష విధించ బడినది. వెంటనే పోలీసువారు వారిని నెల్లూరుకు గొనిపోయిరి గోపాలరెడ్డిగారిని బి. తరగతి ఖైదీలలోను తక్కిన వారిని సి. తరగతి ఖైదీలలోను చేర్చిరి.

### శ్రీమతి ఉన్నవ లక్ష్మీబాయమ్మగారి రాజీనామా

జిల్లాబోర్డు సభ్యత్వమున్కు రాజీనామా ఇచ్చుట

శ్రీమతి ఉన్నవ లక్ష్మీబాయమ్మగారు నేడు గుంటూరు జిల్లాబోర్డు అధ్యక్షులకు తమజిల్లాబోర్డు సభ్యత్వము రాజీనామాను అందజేసిరి,

### న్యాయస్థాన వార్తలు

#### నరసింహశర్మ శిక్ష

సైకిలు దొంగిలించినందుకై రెండు నెలల జెయిలుశిక్ష

ఈ నరసింహశర్మగారి చరిత్ర ప కతాంతి పత్రికలలో తెలిపియుంటిమి. ఇప్పుడు వారి దివ్య చరిత్రలో వింతయగు కొన్ని యంశములు తెలిసినవి. ఇతని మొదటి కులము బ్రాహ్మణులము ఇతని మొదటిపేరు విజయపూరి కామేశ్వరశర్మ ఇతడు తర్వాత క్రైస్తవ మతములో చేరెను. అప్పుడు జాన్, వి. విజయవారి అని నామకరణము చేసికొనెను. తర్వాత తురక అయ్యెను. అప్పుడు మహమ్మద్ యూస్ఫ అనియు నరసింహశర్మ అనియు రెండు పేర్లు పెట్టుకొనెను. ఇతని తండ్రిపేరు వీసి నరసయ్య ఇతని యప్పటి వయస్సు ౪౦ సంవత్సరములు. ఇతని కొక అక్కకలదు. అతని పేరు [illegible] ఇతడు ౧౯౩౨ మే నెలలో కృష్ణాజిల్లాలో సామర్లకోట పోలీసు స్టేషనులో పట్టి వేయబడెను. అతోంతకు పూర్వము కొన్ని ప్రదేశము

### స్థానిక వార్తలు

#### యంత్ర చట్టము

యంత్ర చట్టము జూన్ నెల ఆరవ తేదినుండి అమలులోనికి వచ్చును

౧౯౩౧ సంవత్సరమునకు లోబడియున్న ఏ మిల్లు మిసిను యంత్రశాలలలో పనిచేయుటకు పిల్లలకు కొన్ని సౌకర్యము ఇంతకుముందు ఈ సంవత్సరము ఆరు పైబడియున్న పూనిసి ఎనిమిది గంటలకంటె పనిచేయవచ్చునని యేర్పడెను ఇప్పుడు ౧౨ ఏండ్లలో లోబడియున్న మనుష్యులు ౬ గంటలకన్న ఎక్కువ కాలము పనిచేయ గూడదనియు ఆరుగంటల కాలము విరామములేక చేయ గూడదని చట్టమును చేసిరి ఇంకను పనిచేయించు కొనువారి సౌకర్యార్థమై వారిని తమవద్ద జూన్ నెల ౧ వ తేది ౧౦ ఏండ్ల పిల్లవారిని పెట్టుకొని యున్న ప్రామిస్యూటు చేయ వద్దని యుత్తరువు చేసిరి

#### ఆత్మకూరు రాజాగారు

ఆత్మకూరు రాజాగారు మే నెల ౨౮ వ తేదిన హైదరాబాద్ యందు కాలధర్మము నొందిరి

#### భగవత్ గీతమీద ఉపన్యాసము

ఈ రోజునుండి ఆరుదినముల నొక పండితుడు సోమవారం సాయంత్రము ౬॥ గంటలకు భగవత్ గీతపై ఇంగ్లీషునందు కృష్ణదేవరాయ ఆంధ్ర భాషానిలయమున ఉపన్యసించెదరు కాబట్టి ఎల్లరును రా ప్రార్థితులు.

#### ఉస్మానియా యూనివర్ సిటి ఇంజనీయరింగు కాలేజ్

ఉస్మానియా యూనివర్ సిటి ఇంజనీయరింగు కాలేజియందు చేర్చుకొనుటకు గాను జరుగు పోటి పరీక్ష ౨౭, ౨౮ వ అమర్దాదు యందు జరుగును ఈ పరీక్ష ఉస్మానియా యూనివర్ సిటి కాలేజియందు జరుగును

#### సివిల్ ఇంజనీయరింగు స్కూలు

సివిల్ ఇంజనీయరింగు స్కూలుయందు చేర్చుకొనుటకుగాను జరుగు పోటీ పరీక్ష అమర్దాదు ౧౯ ౨౦ ౨౧ వ తేదీలయందు ఆ స్కూలు యందె జరుగును.

#### పోలీసువాని దొంగతనము

కింగు అండు కంపెనియందు ఒక పోలీసువాడు క్రొత్త ఉన్ని సీసాలను దొంగలించు చుండగా ఆ కంపెని నౌకర్లచె పట్టుకొన బడెను.

#### శోకప్రకటన

పండిత రామచంద్రజీగారు ౨౪ వ తేదిని స్వర్గప్రయాణమై పోయిరి

[illegible] మే ౨౫ వ తారీఖున సిలోని కు వెళ్లిరి

---

లలో తానొక జమీందారుని పుట్టమని చెప్పకొని తిరిగెను

౧౯౨౧ అసహాయోద్యమ కాలములో వాయుద్యమమునకు ప్రతికూలముగా తెనాలిలో తానే ఎనారు మూన్నాను అనుటలో నున్న సత్యము ఏర్పెను. కొని పెక్కు యేమిన్ని దొరక లేదట కొందరు పాత్రికులగ్రంథమున్న ఆ పల్లి కొంతకాలము బ్రతికెను.

అన్ని యుపాయములు తీరిపవ హైదరాబాదులోవచ్చి తురక యయ్యెను. కొంతకాలము ఆంధ్రా మెంబర్ అని యొక పత్రిక తీయుదునని గోపాలరావులో నొక యింటిలో నివాసము తెరిచిచికొని గడుపుచుండెను. కష్టములు మించిపోగా నొక సైకిలు ముకానములో కిరాయకని సైకిలు తీసికొని సికింద్రాబాదులో నొకని కమ్మెను. అతడు సైకిలు మకాంపువాడు ఇతనిపై నంగతనపు నేరము తెచ్చెను. ఈ నేరము ఆరునెలలకు పైగా విచారణలో నడచెను. ఈ ఆరునెలల పర్యంతము మన శర్మగారు జెయిలులో విరామంతు బడుచుండిరి రెండువారముల క్రిందట విచారణజరిగి వీరికి రెండునెలల జెయిలు శిక్ష విధించియున్నారు.

డాక్టరు మహమ్మద్ ఖాన్ జాగీర్దారుగారు [illegible] హైదరాబాదునకు రాగలరని తెలియుచున్నది.

#### కాలిన్సుగారు

సాయిబగుమహబ్ అజ్ఞానుసారము బి. ఎ. కాలిన్సుగారిని ఇంక మూడువేండ్లు హైదరాబాదు యందు పనిలోనుండుటకు అనుజ్ఞనివ్వబడినది.

#### మిసెస్ ఇంజనీయర్

ఈ హైదరాబాదునందలి జహనాబాబంధ్లకు డివిజనల్ అధికారి వీరు అఖిలభారత మహిళా మహాసభవారి శ్రీనివ్యాలకు స్థాపింపబడిన [illegible] పేరుగాంచిపట్టు మందలు ఒప్పుకొనిరి అందునిమిత్తమై వీరు త్వరలోనే బొంబాయి వెళ్లుచున్నారు వీరు బొంబాయిలో నుండునప్పుడు కూడ వీరికి జీతమియ్యబడును

#### దుర్ షాహ మిడిల్ స్కూలు

ఈ మిడిల్ స్కూలును హైస్కూలుగా జూన్ నెల ౧౯౩౦ సంవత్సరమునుండి చేయుదురు దీనిని ఇంతకుముందు ఉస్మానియా హైస్కూలు, దుర్ షా శాఖని అందురు

#### హాజీయాత్రికులు

హైదరాబాదునుండి హజ్ కొరకు వెళ్లిన యాత్రికులు మదీనా సురక్షితముగ జేరి మక్కాలో [illegible] నంపిరి

#### పి. డబ్ల్యు డి శాఖవారు

ఈ శాఖవారు యీక్రింద నుదహరించిన పనులకు గాను ఈక్రింది టెండరుల నొసగిరి

| | | |
|---|---|---|
| | రూపాయిలు | |
| ౧ | ౧౪౫౪౦ | [illegible] పోవుటకు డిగించుటకు |
| ౨ | ౩౦౧౧ | [illegible] బాగుచేయుటకు |
| ౩ | [illegible] | బాగుచేయుటకు |
| ౪ | [illegible] | నాందేడు జిల్లాలో [illegible] వాక కట్టుటకు |
| ౫ | [illegible] | [illegible] రోడ్డును బాగుచేయుటకు |
| ౬ | [illegible] | [illegible] రోడ్డు బాగుచేయుటకు |
| ౭ | [illegible] | [illegible] అ కట్టుటకు |
| ౮ | [illegible] | [illegible] రోడ్డు బాగుచేయుటకొరకు |

#### వ్యవసాయ శాఖవారు

ఈ మొత్తముల రూపాయలు వినియోగింప మంజూరు చేసిరి

| | | | |
|---|---|---|---|
| మెదకు | ౬౦౦ | ౨౫౦౦ | రూప్యములు |
| నిజామాబాద | ,, | ౨౫౦౦ | ,, |
| మహబూబ్ నగర్ | ,, | ౩౦౦౦ | ,, |
| నల్లగొండ | | ౪౦౦౦ | ,, |
| వరంగల్ | ,, | ౫౦౦౦ | ,, |
| కరీంనగర్ | ,, | ౩౦౦౦ | ,, |
| ఆదిలాబాద్ | | ౧౨౦౦ | ,, |
| గుల్బర్గా | | ౨౦౦౦ | ,, |
| రాయచూరు | | ౨౦౦౦ | ,, |
| నాందేడు | ,, | ౫౦౦ | ,, |

#### [illegible]

తెలంగాణ మహాసభకు కనడము [illegible] విద్యార్థి సేవనము [illegible] లోపల వచ్చును

#### అలవెన్సు

ఉస్మానియా యూనివర్ సిటి [illegible] ౨౦౦ రూపాయలు అలవెన్సు ఇవ్వబడెను

గోలకొండ పత్రిక

ప్రమోదూత నామ సంవత్సర జ్యేష్ఠ శు॥ ౪

శనివారము

## ఉరుసు జాగీరు ప్రజలమొఱ

మన రాష్ట్రములో జాగీరుదార్లు చాల ఎక్కువ. మన అదృష్టవశమున వారికి నిరంకుశాధికారము గూడగలదు. అందుచే మన జమీందారులు నిరంకుశ పరిపాలన మొనర్చిరని ప్రజలు మొరపెట్టుకొనిన అందు ప్రత్యేక ఆశ్చర్య మేమియునుండదు. అట్టినిరంకుశ పరిపాలన జరిపినయొక ఉరుసు జాగీరుదారుని మీద రైతులు ఇప్పుడు ఫిర్యాదును జేయుచున్నారు. వారికష్టముల కొంతకు మునుపటి సంచికలో వెల్లడించి యుంటిమి. అవి పన్నెండు.

౧ సర్కారువారివలన రద్దుపరచి నిషేధింపబడిన మొహతర్ఫా పన్నును వసూలుచేయుట.

౨ గ్రామములో ఎవరైన ఇండ్లువిక్రయించుకొన్నచో ఖరీదులోని నాల్గవ పాలు వసూలుచేసికొనుట.

౩ క్రొత్తనేతగాండ్రను ఏర్పరచుకొన్న యెడల పన్ను వసూలుచేయుట

౪ బలవంతముగా జనులకు ధాన్యము నిచ్చి దానికి బజారు వెలకంటె రూపాయి వక్కంటికి ౧౪ అణాలచొప్పున హెచ్చువెల వసూలుచేయుట. ఇచ్చటి పరిభాషలో దీనికి గిర్దము అనియెరు.

౫ చాకలి మంగలి పనివాండ్రను జాగీరుదార్లకు అయిష్టములైనవారి ఇండ్లలో పనిచేయవద్దని ఆజ్ఞాపించుట. ఇప్పుడు ఈ అస్త్రమును పద్మశాలీలపై ప్రయోగించియున్నారు

౬ ఇండ్లు మాభూమిలో కట్టుకున్నారు గనుక ఇండ్లువదలి పొమ్మని జనులను తొందరపెట్టుట.

౭ జాగీరుదారుల ఉద్యోగస్థులు స్త్రీలను అవమానపరచుట.

౮ గ్రామాంతరము పోయిన వారి యిండ్లను స్వాధీనము చేసికొనుట.

౯ ఫిర్యాదుచేసిన వారిని చావగొట్టెదమని బెదరించుట.

౧౦ జనులు వివాదములను తమలో తాము పరిష్కరించుకొనగా మావద్ద పరిష్కరించుకొనవలయునని నిర్బంధించుట.

౧౧ జాగీరుదారుల ఇండ్లలో శుభాశుభ కార్యములు ఏవైనవచ్చిన యెడల డబ్బు వసూలుచేసికొనుట

౧౨ జనుల ఇండ్లలో శుభకార్యములు జరిగినయెడల డబ్బు వసూలుచేసికొనుట.

మేము చాల నిరంకుశప్రభుత్వముల గూర్చి విన్నాము. పూర్వము 'నీరో చక్రవర్తి తన ఆనందమునకై రోమును కాల్చినాడన్న ఇది ఎంతో అమానుష్యమంటిమి!' ఔరంగజేబు చక్రవర్తి జిజియా (జట్టు) పన్ను విధించిరని విని అయ్యో మొగలు సామ్రాజ్యమున ఎట్టిపని జరిగినదని చాల విచారపడితిమి. ఇందూరు మహారాజుగారు ఒక విటస్త్రీయందు రక్తులై తమనాకర్షించ గొప్పగలభా చేయించినపుడు ఏ జెంతలోభిరా! యని వ్యాకులత జెందితిమి. అయితే పై నుదహరించిన వారందరును ఎట్లో తగినట్లు శిక్షింపబడిరి, కాని ఇప్పుడు మేముపైన దెలిపిన ౧౨ అంశముల గూర్చి చూడగా వానిని మరిపించుచున్నవి. ఈ రాజ్యమునకు ఏపేరుపెట్టుటకు మాకు తోచకున్నది. ఇట్టి ౨౦ వ శతాబ్దమున స్త్రీలు ఒకజాగీరుదారుని నౌకర్లచే బాధింపబడుచున్నారని వినుట కేవలము ఆజాగీరుదారుని కేగాక మన రాష్ట్ర ప్రభుత్వమునకు గూడ తీరని చెడ్డపేరును దెచ్చుచున్నది.

ఈవిషయములు గూర్చి అచ్చటివారు కొందరు మొరపెట్టుకొనియున్నారు. వారు ఇంతకుముందే మారకుండ కబూలించిగారి వద్దనుండ మొరపెట్టుకొందురని తెలియుచున్నది. కాబట్టి ఇప్పుడు నిరంకుశాధికారమెట్టిదియో ఎరుగనట్టియు స్త్రీలకు సమానహక్కులనిచ్చినట్టిదియునగు ఇంగ్లండునుండి వచ్చిన యాట్రెంచిగారు జాగీరుదారుని మీద నొక అనధికార విచారణసంఘము Non official enquiring committee నేర్పాటుజేసి అందలి సత్యాసత్యముల విచారించి తక్షణమే జాగీరుదారుని మీద తగు చర్యను దీసికొందురని నమ్ముచున్నాము.

## బర్మాలోని ఆంధ్రసోదరులు

మనదేశములో బాగుగ జీవించుటకు తగు సంపాదనలేనందుచే మన ఆంధ్రసోదరులు కొందరు బర్మాయందు జీవించుటకై వలసబోయిరి. అట్లు వారక్కడనుండి నప్పటికిని వారి ఆంధ్రత్వమును మరచిపోకుండుట చాల ప్రశంసనీయము. వారు మొన్న మొన్ననే ప్రథమాంధ్రమహాసభను దేశోద్ధారకుని అధ్యక్షత క్రింద జరిపి వారి ఆశయముల బహువిపులముగా వెల్లడించిరి. అట్టివారు ఇప్పుడు చాలబాధ నొందుచున్నారని విని వారికి తన స్వానుభూతిని చూపని ఆంధ్రుడుండడు. అదియేమి దురదృష్టమో కాని ఈసంవత్సరము వారు చాల కష్టముల పాలగుచున్నారు. మొన్న మొన్ననే గొప్పభూకంపము వల్ల చాల కష్టపడిరి. ఇప్పుడు మరలవారిని అచ్చటి బర్మీయులు చాల అన్యాయముగ చావమోదిరని తెలియుచున్నది. అట్లుదెబ్బలు తిన్నవారికి మేము మనఃపూర్వకముగా మాస్వానుభూతిని దెల్పుచున్నాము. తక్షణమే బర్మాగవర్నమెంటువారు ఒకకమిషను నేర్పాటుచేసి వారిబాధ మాన్పెదరని నమ్ముచున్నాము. ఇక్కడి ఆంధ్రులుగూడ వారికి తగు ధనసహాయముచేసి తమకువారియందలి సోదరప్రేమను వెల్లడించెదరుగాక!!

## అమరచింత రాజాగారు

అమరచింత రాజాగారైన శ్రీ రామభూపాలుగారు మే నెల ౨౧ వ తేదిన డాక్టరు యమ్. జి. నాయుడుగారి ఇంటిలో మరణించిరని దెల్పుటకు చాల చింతిల్లుచున్నాము. వీరు రెడ్డికులజులు, [illegible]. గొప్పఉదారభావులు. వీరికి పుత్త్రిసంతానమునున్న. అందుచే ఇప్పుడు స్టేటు కోర్టుఆఫ్ వార్డ్సు స్వాధీనమగుట నిశ్చయము కాని మనసర్కారువారు ఆసంస్థానమును బాగుగ అభివృద్ధిలోనికి దెచ్చి శ్రీరాణీగారు ఇకముందు చేసికొనబోవు దత్తుని స్వాధీనముజేయుదురని నమ్ముచున్నాము. ఇప్పుడు రాజాగారు మరణించినందులకు గాను చింతాసాగరమున మునిగియున్న అమరచింత రాణీగారికి మా మనఃపూర్వక అనుతాపమును దెలుపుచున్నాము. చనిపోయిన రాజాగారి ఆత్మకు చిరశాంతి నొసంగుగాత యని దేవుని ప్రార్థించుచున్నాము!

## నిజాము కాలేజి

ఈ సంవత్సరము నిజాముకాలేజీ పరీక్షా ఫలితములు చాల శ్లాఘాపాత్రముగనున్నవి. కేవలము ఇక్కడనుండి పరీక్షయందు కృతార్థులైన వారి ప్రతిశతసంఖ్య (Percentage) చాలఎక్కువగుటయేగాక ఇంటర్మీడియేటు పరీక్షయందు 9 మంది ఫస్టుక్లాసులోను త్తీర్ణులైరి; పైగా బి.ఎ. యందు నలుగురు లెక్కల పరీక్షయందు ఒక్కరు యేకనామిక్సు యందును ఫస్టుక్లాసులో నుత్తీర్ణులైరి. ఇట్టి ఫలితముల దెప్పించినందులకుగాను మేము నిజాముకాలేజి ఆచార్యసంఘము (Professors staff) ను మనఃపూర్వకముగా నభినందించుచున్నాము. ఈతూరి పరీక్షలలో లెక్కలలో ఇంటరుయందు ఏడుగురును బి.ఎ. యందు నలుగురును ఫస్టుక్లాసులో నుత్తీర్ణులైరి. అందుచే ఈకాలేజీయందలి లెక్కల ఆచార్యులు (Professor) అగు అరుణాచలం శాస్త్రిగారిని, కృష్ణమూర్తిగారిని మిక్కిలి అభినందించుచున్నాము. ప్రతిసంవత్సరమును ఇట్టి పరీక్షా ఫలితములు వచ్చునని నమ్ముచున్నాము.

## జాబులు

[illegible] బుధవారమున వెలువడిన గోలకొండ పత్రికయందు ప్రతికాపి [illegible] శీర్షిక క్రింద శ్రీజటప్రోలు రాజాగారి విద్యాభిమాన ప్రశంసయు, ప్రస్తుతము శ్రీరాణీగారి పరిపాలనా కాలమును గూర్చియు, విద్యార్థి వేతనముల విషయమునకు మాత్రము కొంత వంకగల్పించి వ్రాయబడి యున్నది.

విద్యార్థి వేతనముల బడసి, విద్యనేర్చికొనుచుండు కొందఱు విద్యార్థులు కొన్ని పరీక్షల నొప్పుకొనమిచే వారి విద్యావేతనముల నిలిపి యున్నారని వ్రాసి యుండుటయే గాని యందలి సత్యాసత్యములు [illegible] లేక ఎటువంటివారి లోపమో గాని యూహింప వలసిగా నున్నది

కొందఱు విద్యార్థులు చదువునెడ యందరి జ్ఞానమును ఒక్కటిగా నుండదనుట నిర్వివాదాంశము. "లోకోభిన్నరుచిః" యను వాక్యము ననుసరించి యొక విద్యార్థి గణిత శాస్త్రమునందు మక్కువ యాసక్తి గల్గి యుండు. మరొక్కడు వాగ్ధాటిని, నిపుణుడై యుండు. వేరొక్కడు శరీర, భౌతిక, యిత్యాది శాస్త్రపఠనము నందాసక్తి మెండుగ గల్గియుండు. ఇట్టివారల బరిశీలించి ఎవ్వరెవ్వరికి ఎట్టివిద్య గఱపవలయునో ఆశాఖయందు మాత్రమే విద్యగఱప ప్రయత్నము___ "నేర్చికొనుడు" అనుటవరత్తమగునా? అట్లుచెప్పుటయు యొకదోషముగ బరిగణింపబడ వలెనా!

ఈ పత్రికయందు ప్రచురింపబడిన విద్యార్థి వేతనము లిట్టివే. అందుచే నిందులకు శ్రీ మహారాణిగారి గారివారికు బాధ్యులో యెవరు కాదు యూహింపగలరు, ఇంతేగాక కడుదాప్పనుండు హైదరాబాదు ఆంధ్ర మద్రాసు విశ్వవిద్యాలయముల (Universities) మాని, దూరమున నెక్కడనో యుండు కలకత్తా [illegible], యిత్యాది విశ్వవిద్యాలయముల జనుపగోరునో, నిరాకరించుట యునౌకలోపమగునా?

ఇచ్చటి విశ్వవిద్యాలయము (Hyderabad University) లో, జనపాలాశ ప్రయత్నము యుక్తగతను బొందజాలకయు, అట్టి కాలమేగాను పంపని యొక విద్యార్థి "నేను కలకత్తా విశ్వవిద్యాలయ పరీక్షకు బోయెదను, నాకు వలయు ధనమొసంగు" డనిన నిరాకరించినదో సమేమో ప్రాజ్ఞు లూహింతురు గాక.

ఇంకొకటి ఈ జటప్రోలు రాజ్యము నైజాము రాష్ట్రము సంబంధమునందుచే ఉర్దు భాషయు, ఇంగ్లీషును నేర్చికొనుట యొక్కడు ప్రయోజనకారియగు గాని ఒక్క యింగ్లీషు విద్యయే నాకు జాలునను విద్యార్థుల వేతనముల నిలుపుట గూడదోసమేనా?

కావున పూర్వమగు విషయములు పత్రికాముఖమున వెల్లడించబడవలెనని నాయూహ.

ఇట్లు

కొల్లాపురం
తే 22-6-1930 | క. వేంకట సుబ్బయ్య

[ఈ వెంకటసుబ్బయ్యగారు సంస్థానపు ఉద్యోగి కాబట్టి తాము చేసినది మంచిదని చెప్పుటలో ఏమాత్రము ఆశ్చర్యము లేదు]

గో. సం.

# శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయము

## వీరేశలింగ వర్ధంతి

[ఒక విలేఖరి]

సోమవారము (౨౭-౫-౧౯౩౯) సాయంకాలము ౬-౩౦ గంటలకు నిలయ మందిరమున స్త్రీ కేమురైన రావు బహద్దరు కందుకూరి వీరేశలింగముగారి వర్ధంతి జయప్రదముగా జరుపబడెను. సహితు పలువురాంధ్ర ప్రముఖులు విచ్చేసిరి.

కార్యదర్శి ప్రతిపాదనపై సుప్రసిద్ధాంధ్ర కవులును, చారిత్రక పరిశోధకులును నగు శ్రీమాన్ దూపాటి శేషాచార్యులుగారు అధ్యక్షత వహించిరి, శ్రీమాన్ దూపాటి వేంకట రమణాచార్యులుగారు ఉపన్యసించిరి.

ఉపన్యాసకులగు శ్రీయుత రమణాచార్యులుగారు వీరేశలింగముగారి భాషాసేవను, కవిత్వమును, వచన రచనా శైలిని ప్రశంసించిరి. వీరేశలింగముగారు రచించిన గ్రంథములనుండి యుపన్యాసకులు పెక్కు ఉదాహరణముల నిచ్చిరి. ఉపన్యాసకులు సుమారొక గంటకాలము గంభీరముగ, సోదాహరణ పూర్వకముగ, సవిమర్శకముగ వీరేశలింగముగారి గ్రంథములను గురించి మాట్లాడిరి.

తరువాత శ్రీమతి యుండిరాలాయి యను బాలిక వీరేశలింగముగారు స్త్రీల విషయమై సాంఘికముగ, భాషావిషయమున, చేసిన సేవను గొనియాడెను. అధ్యక్షుల యుపసంహారోపన్యాసము తరువాత కార్యదర్శి వారి యధ్యక్షులకును, ఉపన్యాసకులకును కృతజ్ఞతా వందనము లర్పించుటతో సభ ముగిసెను.

ఉపన్యాసకుల యుపన్యాసములు ప్రకటనార్థమై ప్రత్యేకముగ గోలకొండ పత్రికకు పంపబడుచున్నవి గావున నిటవాని సారాంశము విస్తరించి వ్రాయబడలేదు.

### ఉపన్యాస సారాంశము

౧౯౩౦ మే ౨౭ వ తేది శ్రీకృష్ణదేవరాయాంధ్ర గ్రంథాలయమున శ్రీ శేషాద్రిరమణకవులలో నొకరగు వేంకట రమణాచార్యులుగారి ఉపన్యాస సారాంశము.

ఆంధ్రులలో వీరేశలింగముగారు సుప్రసిద్ధ వ్యక్తి. ఆయన రచనా కౌశలము కల్పనాశక్తియు సామాన్యములు. స్వయంకృషితో వాఙ్మయమున నున్నతస్థానము బడసిన వారిలో నియన ప్రథమ గణ్యుడు. వాఙ్మయమున నాయన త్రొక్కనిత్రోవలు లేవు. నన్నయభట్టు మొదలు శ్రీనాథుని వరకుగల కవులు దాదాపుగ అంధ్రీకరణముతోనే కవితా జీవితము గడిపిరి. అవల రాయల కాలమున స్వతంత్ర రచనము ప్రబంధ రూపమున బయలుదేరినదిగాని అదియెంతో కాలము స్వతంత్రముగ నడువలేదు. స్వతంత్రతలెడగు రాయల యనంతరము కవులు దాదాపుగ అనుకరణమునకుఁ బోవుటచేఁ గావ్యలోకమంతయు గథా ప్రధానముగాక వర్ణనాంశ ప్రధానముగ మారిపోయినది. యవనుల దండయాత్రలు ఆంగ్లేయుల రాజ్యస్థాపనము మున్నగు క్లిష్టపరిస్థితులలో ఆర్యులలోఁ గవితాకళాభిరుచి వెనుకంజ వేసెననియే చెప్పవచ్చును. ఈ సమయమున మెకంజీ దొరవారు అధికార పదవియందుండి స్థానిక చరిత్రములు సేకరించియు ప్రౌనుదొరవారు లిఖిత గ్రంథములు సేకరించి ప్రాచ్య లిఖిత గ్రంథాలయ నిర్మాణము నకుఁ గడంగిరి. వచన రచనమున దదలువాడ సీతారామ శాస్త్రిగారు పురాణము హయగ్రీవ శాస్త్రిగారు పాడిళ్ల రామస్వామి శాస్త్రిగారు చిన్నయసూరి బహుజనపల్లి సీతారామాచార్యులు వారు పూనుకొనిరి గాని వారి శైలిలో భావ్యాకతగాని మార్దవము గాని విషయబోధక శక్తిగాని యనుమగా నున్నది. ఆ కాలపు వచనరచనము నకు భారత సావిత్రి, ప్రతాపచరిత్రము, దండకవిలెలు, స్థానిక చరిత్రములు, వీరరాజా భారతము మున్నగునవి యుదాహరణప్రాయముగ నుండెడివి. ఈ సంధిగ్ధయుగమున వీరేశలింగముగారు కవితా పథము నలంకరించి అర్వాచీన భాషాశైలికి వచనరచనమునకుఁ గ్రొత్తత్రోవ చూపిరి. సామాన్యముగ మనము మాటలాడుకొను తేటతెనుగు మాటలు వ్యాకరణ బద్ధముగ గ్రంథస్థము గావించుటలో వీరేశలింగముగారి ప్రజ్ఞ యనన్య సామాన్యమైనది. సమకాలికులకు వీరేశలింగముగారి శైలి యనుకరణ యోగ్యమై తరువాతి తరము వారి కాదర్శప్రాయమైనది. "గద్యం కవీనాం నికషం వదంతి" అన్నట్లు గద్యరచనను సామాన్యము గాదు. కావననే పంతులువారు గద్యమున తిక్కన యను బిరుదము చూరగొన గలిగిరి.

ప్రజల భావముల నాకర్షించి సంఘములో మంచి నుపదేశించుటకును దురాచారములను సంస్కరించుటకును మనలో చిరకాలమునుండి పాతుకొన్న అధికార దౌర్జన్యము లేక్యాభిరతము పూర్వాచార పరాయణత్వము మున్నగునవి తొలగించుటకు పంతులువారు ప్రహసన రూపమున క్రొత్త వాఙ్మయము వెలయించిరి. వీరి ప్రహసనములలో నొక వింతగలదు. ప్రతి వ్యక్తియు గథాపాత్రము ఎవరి మట్టునకు వారు తమదిగ భావించుచుందురు వారు. అందుచే పంతులువారికి బ్రతిపక్షుల సంఖ్య పెరుగుటయు రాజకీయాభియోగములు జరుగుటయు గొంతవరకు సంభవించినా గర్భిత ప్రహసనములకు సహింపక ఆత్మహత్యకు పాల్పడుట జరిగెనని అకాలపు పెద్దల వలన వింటిమి. ఏమైననేమి వారికి బ్రధాన సాధనము వ్యాసరచనము. ఈ విధముగ గ్రంథరచనము సంస్కరణమునకుపాతగగొన్న వారు తరవాఙ్మయములలో నుండురేమోగాని ఆంధ్రభాషకు వీరలే ఆద్యులు.

పంతులు వారి రచనమున అద్భుత కల్పనములు గల కథాంశములు కొన్ని కలవు. అవి యు నిజముగ జరుగుచున్నటులే యుండును. సతి చంద్రికలోని సంధి విగ్రహములోని కథలు అందలి పాత్రములు మనతో గలసి యుండు వ్యక్తులవలె గోచరించును. ఇట్లు అప్రకృత జీవములను చిత్రించి పాఠకుల ముందు నిల్పి వానికి మానవ వ్యక్తిత్వము నొసగుటలో దిక్కన సోమయాజితో పంతులువారు సమానులు. వారి సత్యరాజాపూర్వ దేశయాత్ర కల్పిత గ్రంథమని యెరింగియు జదువు చున్నపుడు మనము సత్యరాజుతో కథాంశములలో మగ్నము గాక తప్పదు.

నిజమగు ఉపజ్ఞను వీరేశలింగ కవిగారిలో నాలవ వరకు దక్కినది దోచును. దాదాపుగా వారి గ్రంథములు అనుకరణములు అంధ్రీకరణములు. కవిక మనోరంజనము వారి గ్రంథములలో పెక్కింటి పేరొందిన కవితా గ్రంథము. కాని యది యాహాటిక్సం గార్ప్రవాహ మున విమరీన జాలక సామాన్యకావ్య దోషము లకు గురియయ్యెను, బ్రహ్మయ్యశాస్త్రిగారు పూ. రామ కృష్ణయ్యగారు కొ. వెంకట రత్నముగారు ఇంక కొందరు పండితులు వారి గ్రంథములపై తీవ్ర విమర్శనము గావించి వారిని విసుగెత్తించ పరచిరి. దీనికాలియందు పంతులువారు ఆంగ్ల గ్రంథముల నాంధ్రీకరించుట యందును సంస్కృతాంధ్రీకరణమునందును స్వతంత్ర రచనమునకు దీసిపోని క్రొత్త పుంత త్రొక్కి తెలుగు బాసకు క్రొత్త తేజ గూర్చిరి. కాళిదాసు అపు వరర్స్టు వారు చమత్కార రత్నావళి యను పేర వెలిగించి కథా కాలము తొమ్మిదవ శతాబ్దముగ నిర్ణయించి ఆనాటి చోడ పాండ్య రాజ్యముల పరిస్థితులలో గథాంశము కలిపిరి. ఇట్లే వారి యాంగ్లాంధ్రీకరణములు స్వతంత్రాంధ్ర గ్రంథముల మాదిరిగ నుండ కొంతయు కృషి చేసి సార్థకులైరి.

పంతులువారు వ్రాసిన గ్రంథములలో ఆంధ్ర కవుల చరిత్రము మిగుల విలువగలది. అందు వారు కవిమిత్ర యుకాలము నిరూపించుటలోను ఆంధ్ర శబ్ద చింతామణి నన్నయ్య భట్టు కృతము కాదనుటలోను స్వతంత్ర భావములు జూపి చరిత్ర విమర్శ దమ పక్షమునకుఁ ద్రిప్పుకొనిరి. మన వాఙ్మయమున నున్న గ్రంథరాజములలో ప్రథమ స్థానము కవుల చరిత్రమున కీయక తప్పదు. అందుకొన్ని సిద్ధాంతములు మనకు బ్రమాదములుగ గోచరించినను గ్రంథముపై మాత్రము అభిమానము వీడువలదు. ఆ గ్రంథరచనమునకు వారొందిన శ్రమ మన మూహకుఁగలిగిన మేలు అపారము. పాపము ఆంధ్రకవుల చరిత్ర " మూఁడు భాగములు ముగియునిది మరణింప వద్దని పంతులు వారు నిశ్చయించు కొనిరి. మొదటి భాగమును సంస్కరించి డెబ్బదిమూఁడవ యేట ప్రకటించి వారిక దోషము తన దేహమునకేగాని బుద్ధికి సోకలేదని చెప్పుకొనిరి. రెండవ భాగము సంస్కరించుచు మధ్య వేసంగిలో మదరాసున ఆకాలమృత్యు ముఖమునఁ బడిరి. పంతులువారు వ్రాయుమానిన కవి జీవితము పూర్తిచేయుటకుఁ దగు సాయము గావింపవలసిన విధి ఆంధ్రులపై గలదు. పంతులువారి స్త్రీ విద్యావిధాన సంస్కరణోద్యమము జాతికి మహోపకారి చేసి గూర్చినది. ఆంధ్రదేశమిపుడితర దేశములతో బాటు స్వాతంత్ర్య సంపాదమునకై ఆత్మార్పణము గావించుచున్నది. ఆంధ్రులు త్యాగమున వ్యగ్రులై యున్నారు. ఈ తరుణమున యావదాంధ్ర దేశపక్షమున వీరేశలింగ వర్ధంతి జరిపిన మిమ్ము ప్రశంసించెదము. పరిశోధనమున అవకాశములను మేము వ్యాసాంశములఁ జెప్పదలచినవి అన్యథాతలంపక ఆ మహానుభావుని జీవితాదర్శములఁబాటింప మిమ్ము గోరుచున్నారము.

### పరిశోధనము

నిజాము రాష్ట్ర ఆంధ్ర పరిశోధక సంఘపక్షమున శ్రీ శేషాద్రి రమణకవులు హైదరాబాదు కృష్ణదేవరాయ గ్రంథాలయములోని శాసనములను బరిశోధించుచున్నారు. ఈ యవకాశము ను దాటిపోనీయక ప్రాచీన గ్రంథములు గల వారు తామ్రశాసనములు వానిని రాతలు ప్రతులు కలవారు సంఘమునకు దయచేసినచో పరిశోధనానంతరము తిరిగి పంపుదురు. ప్రాచీన గ్రంథములు గలవారు విశేషించి శాసనములు గలవారు అచటికిఁ జేసి మార్గములు వాని వివరములు గూడ స్వయముగాఁ గాని ప్రతి [illegible] ముఖముగాని తెలుప ఆంధ్రసోదరులు ప్రార్థితులు.

ఇ. సీతారామరావు
జా॥ కార్యదర్శి పరిశోధనా సంఘము.

# ఇష్తెహారు హరాజు

## మహాకమే అవ్వల్ తాలుకుదారీ జిలే మెదకు

బఇజ్లాసు మౌల్వీ మీర్ ముహమ్మద్ ఖాన్ సా॥ అవ్వలు తాలుకుదారు

ఇందువలన సమస్త జనులకు తెలియ పరచుట యేమనగా అందోలు తాలూకాలోని ఈ క్రింద వివరింపబడిన గ్రామాదుల భూములు (అరాజియాత్) ఫతేనహర్ (కాలువ) క్రింది ఖారజు అజ్ ఖాతా, పోరంబోకు, గాయరాన్ల మింజంలే ఫతెనహర్ క్రింద సేద్యానుగూలమగు భూముల యొక్క ఖుజుజా హక్కు మహకమా హాజాలో తేది ౭ అమర్దాద్ సన్ ౧౩౩౯ ఫసలి నేబారా హరాజు చేయబడును. కోరికగలవారు నిర్ణయ తేదిన పగలు ౧౧ గంటలకు మొకాం ఫకీపూర హెడ్ వర్క్సు (తాలూకా మెదకు) ఇజ్లాసు జలాపై హాజరు అయ్యి సవాల్ చేయవచ్చును,

| నంబరు | గ్రామం | నంబరు | గ్రామం |
|---|---|---|---|
| ౧ | నాగసాన్ పల్లి | ౪ | గాంధార్ పల్లి |
| ౨ | కొత్తపల్లి | ౫ | దత్తివాడ |
| ౩ | పోడ్చిక్ పల్లి | ౬ | ఇత్వారం |
| | | ౭ | ఎల్లాపూర్ |

ఎక్కువ రొక్కంపై ఎవరి సవాలు గాగలదో వారిపేరట నేబారా అమల్ కాగలదు. హరాజు పాబడిన రకము వెంటనే దాఖల్ చేయవలయును. లేని యెడల జబితా ప్రకారం కార్రవాయి చేయుటం గాగలదు. ఒక వేళ భూముల పరిశీలన కొఱకు ఇష్టపడిన తహశ్శీలు ద్వారా పరిశీలన చేయవచ్చును. హరాజు అయిన తదుపరి భూములు కొన్నవారు సన్ ౧౩౪౦ ఫసలీ కొఱకు పై భూములు అబీ ఫసలు సేద్యము చేయవలసియుండును. కాలువనుండి నీటి వసతి చేయబడును. ఒకవేళ భూములు పడావ పుంచబడిన యెడల బిలా లిహాజు పడావరకం కాయపరుచబడును. సంబంధించిన పట్టిక హరాజు దినమున తెలిసికొనవచ్చును.

అవ్వలు తాలుకుదారు.

[ఈ చిన్న వ్యాసమును శ్రీమతి ఇందిరాదేవి గారు సోమవారము ౨౬-౫-౩౦న జరిగిన వీరేశలింగం పంతులుగారి వర్థంతి సభలో కృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయమున చాల స్ఫుటమగు స్వరముతో సభ్యుల సన్నిధిని చదివియుండిరి. దేవిగారు చిన్న వయస్సుకలదైన పుటికి ఉత్సాహముతో వచ్చిన తన సోదరీమణుల కందఱకు మార్గదర్శినియైనందులకు గాను ఈ వ్యాసమును ఇందు ప్రచురించుచున్నాము] సంపాదకుడు, గోలకొండ పత్రిక.

సీ॥ బాల వితంతుల పరితాపము లార్పి
ధరణిలో దండిగా దనరినావు
సంఘమందలి దురాచారముల్ ఖండించి
శౌర్యసాహసముల జాటినావు
ఆంధ్ర భాషను నవ్యంబౌ శక్తితో
నట్టి నీ పొసక్తి దెలిపినావు
నిష్ఠ గడించిన నిఖిలధనమ్మును
పరహితార్థమ్ముగ బంచినావు
ఆంధ్రలోకమునకు రవివై వెలిసినావు
జనులసేవను సకల మర్పించినావు
తెలుగువారికి కీర్తిని దెచ్చినావు
విదిత వీరేశలింగార్య విబుధవర్య

---

# కీ. శే. కందుకూరి వీరేశలింగము పంతులుగారి వర్థంతి


## స్త్రీల కృతజ్ఞత

సోదరీమణులారా! సోదరులారా!! ఈ వైశాఖబహుళ త్రయోదశి శ్రీ పంతులుగారు పరమపదించిన దినము. ఆంధ్ర స్త్రీపురుషులెల్లరీ శుభదినమున శ్రీపంతులుగారు గావించిన మహాకార్యముల స్మరించి యా యాదర్శమూర్తిని అనుసరింప ప్రయత్నింతురు గాక. మత విషయమున గానీ, సాంఘికముగ గానీ, రాజకీయముగ గానీ ఎవరు మానవాభ్యుదయమునకు యాత్మసమర్పణము గావింతురో యట్టి మహనీయులెల్లరు దైవాంశ సంభూతులె. ఈ విశాల విశ్వమునందరయుటగా నుదయించినట్టి యాశ్చర్య తేజోవిరాజితులలో శ్రీ వీరేశలింగము పంతులుగారొకరు. ఈ మహనీయుని పాండిత్య ప్రతిభను గానీ కవిత్వ పటిమను గానీ యకుంఠిత కార్యదీక్షను గానీ వివరింప నేనర్హను. ననుమిగ నాస ఆ యుగ నారపురుషుడు స్త్రీలకు జేసిన యొనరే వి యుపకారముల నొకటి రెండింటిని స్మరించి యా మహనీయాత్ముని నా కృతజ్ఞతాంజలి నర్పించెదను. స్త్రీలనగా తమవలెనె మానవ జాతికి చెందినవారనియు తమకువలె వారికి బుద్ధియు జ్ఞానమును గలదనియు తమవలెనె స్వాతంత్ర్య భాగ్యముల ననుభవింప నర్హులనియు అనువిషయమునే పురుషులాకాలమున విస్మరించి యుండిరి. అజన్మాంతము కృంగిపోవుటకె విద్యా వివేకముల గోల్పడి యున్న స్త్రీలనుగూడ తమ ప్రత్యేక వ్యక్తిత్వమును దెలిసికొనలేక యుండిరి. ఇట్టి దీనత్వములో స్త్రీలున్న సమయమునందు పంతులుగారు స్త్రీల దుస్థితి దలచి చింతించి వారి యుద్ధరణకు బూనిరి. పంతులుగారు గావించిన మానవ సేవలో జాలభాగము స్త్రీ సంఘాభ్యుదయమును గూర్చియే యని చెప్పవచ్చును. స్త్రీల నిమిత్తమై పంతులుగారు గావించిన ప్రథమ కృషి విద్యా వ్యాపనము.

కడచిన యేబది వత్సరములలో నాంధ్ర స్త్రీ సంఘము మేమాత్రమైన విద్యాభివృద్ధి

వివేకోన్నతిని బడసియుండినచో. వరిపంతులుగారు గావించిన మహత్కృషి ఫలితమే యనుట కు సందియము లేదు. స్త్రీ విద్యను మహాఘోర దోషముగా భావించెడి యా దినములలో స్త్రీకి మూలముగను, గ్రంథమూలముగను వ్యాసోపన్యాసముల మూలముగను. పంతులుగారు గావించిన ప్రబల కృషివల్లనే నేడు బాలికలెట్టి విరోధము లేకుండ పాఠశాలలకేగ గలుగుచున్నారు. ఇప్పుడాంధ్ర వాఙ్మయమెంతయో వర్ధిల్లినది గాంచుచున్నది. ఎన్నియో నవలలు కథలు గీతములు బయలువెడలినవి. కాని యీ నాడు పంతులుగారు బాలికల నిమిత్తమై వ్రాసిన సత్యవతీ చరిత్రమనబడు చంద్రమతీ చరిత్రమనబడు ఈ కాల మాత్రము గానరావు. శిశువులకు గూడ నర్థమగునట్టి సులభశైలియందు స్త్రీ విద్యయందు ఆదర్శములగువానికి గూడ హృదయరంజకముగునట్లు వ్రాయుటకై, గను మనోజ్ఞముగను సత్యవతీ చరిత్ర రచియించిరి. నేటికి నేటికి బాలబాలికలకు గూడ పంతులుగారు వ్రాసిన సత్యవతీ చరిత్రము యుగయుగములకెల్లర కాదర్శప్రాయమై ప్రఖ్యాతమైయున్నది. పంతులుగారు గావించిన ద్వితీయ కృషి వేశ్యా సంఘమునుగూర్చి. పంతులుగారు వేశ్యలలోను వేశ్యా ప్రియులలోను గూడ విశేష సంస్కరణము గావించిరి. వ్యాసముల చేతను ప్రహసనముల చేతను వేశ్యలకు తమ వృత్తిమీదను పురుషులకు వేశ్యలమీదను విముఖతను గల్పించిరి. నేడు కళావంతుల సభలు సమాజములగుటయు వివాహ సమితులేర్పడుటయు కరణాలయములు స్థాపింపబడుటయు మేళములు బహిష్కరింపబడుటయు నాడు వేశ్యాసంఘ సంస్కరణమునకు పంతులుగారు గావించిన ప్రయత్న ఫలితమే యనుటకు సందియము లేదు. పంతులుగారు గావించిన తృతీయకృషి కన్యావిక్రయమును నిషేధించుట. మా నవప్రకృతి విరుద్ధమును దుష్కరమును నగు నీ దురాచారమును పంతులుగారు తీవ్రముగ ఖండించిరి. వరవిక్రయమే గాని కన్యావిక్రయ మీదినములలో చాలవరకు నశించినది. కొడుకుల వలెనే కుమార్తెలను గూడ తమకన్న బిడ్డలేనని తల్లిదండ్రులిప్పుడు భావించుచున్నారు. పుత్రులతో సమముగ పుత్రులను వృద్ధికి దేవులయునవి జనని జనకు లిప్పుడు చేయ. కన్యావిక్రయము మొప్పుడు సన్నగిలినదో వృద్ధ వరుల వివాహము అప్పుడే సన్నగిలినది. స్త్రీలలో విద్యాభివృద్ధి గావించియు వితంతువులకు పునస్సౌభాగ్యము గల్పించియు వేశ్యల సంస్కరించుటకేనియు అతిబాల్య వివాహముల నిషేధించియు కన్యావిక్రయముల ఖండించియు పంతులుగారు స్త్రీలకు గావించి నయుపకృతి యనిర్వచనీయమైనది. అపారమైనది. నేడు స్త్రీ సంఘము మీపాటి యభ్యున్నతి గాంచుటకు శ్రీ వీరేశలింగము పంతులుగారు స్త్రీ సంఘాభ్యుదయమునకై గావించిన మహాప్రయత్నముల వలన నాంధ్రుల చిత్తములలో తెలియకుండ కలిగిన సంస్కార ఫలితమే యనుట నిశ్చయము. స్త్రీల కిట్టి యుపకృతులను గావించిన శ్రీ వీరేశలింగము పంతులుగారి నామము స్త్రీలోకము సర్వకాలము కృతజ్ఞతతో స్మరించుట ధర్మము. భర్త గావించిన సత్కార్యములకెల్ల చేదోడు వాదోడుగ నున్న మహాపతివ్రతా శిరోమణియను సార్థకము చేసిన శ్రీ రాజ్యలక్ష్మమ్మగారి యొక్కయు శ్రీ వీరేశలింగము పంతులుగారి యొక్కయు యాత్మలకు భగవంతుడు శాంతిని ప్రసాదించుగాక యని విరమించుచున్నాను.

---



మా వద్ద ఆర్మోనియములు హార్మోనియములు, గడియారములు, గ్రామఫోనులు, రికార్డులు, తదితర వస్తువులు, ఫోటోగ్రాఫ్ సామానులు మొదలగునవి చౌకైన ధరలకే లభించును.

ఎలయు నారికి       ...       బదులు

బి. జి. చిమల్‌గీకర్
గౌలిగూడెం        పత్తర్‌ఘట్టీ, హైదరాబాదు

---



బీమా చేయుట ప్రతి వివాహితుని
కర్తవ్యమై యున్నది

సంసార రక్షణకు ఇప్పుడే నీ ప్రైకము ప్రుడెన్షియల్ కంపెనీలో చేర్చుము

పుత్రుల విద్యకొరకు నాటికాదారుగ నీ ద్రవ్యము భద్రపరచుము
కూతురు అరణముకొరకు నీ భార్యకు ఆధారము చేయుము.
వృద్ధాప్యమున ఆధారము కొరకు నీ వృద్ధ దశకొరకు ఆధారము చేసికొనుము.

ఇందుకై తెలివిగల మార్గము

THE
PRUDENTIAL
—OF ENGLAND—
తో బీమా చేయుటయే

బ్రిటిష్ రాజ్యమంతటిలోనున్న
ఇన్సూరెన్సు కంపెనీ లన్నిటికంటె పెద్దదై,
౩౬,౦౦౦,౦౦౦ పాలసీ దారులను మించియున్నారు
వివరములకు యీ కూపనును పంపుడు

V        11

To The Prudential Assurance Co., Ltd.,
Clive Buildings, CALCUTTA.
Please send me particulars of an Endowment Assurance, with/without profits for ........ years for Rs. ........
My age next birthday will be ........ years
Name ........
Address ........
PLEASE WRITE IN BLOCK LETTERS.

# గ్రంథస్వీకారము

## సమదర్శిని ఉగాది సంచిక

[illegible]

## చక్రపాణి ఐదుగంటలు

[illegible]

Notes on Bazaar and indigenous Drugs useful in the Treatment of Animals by Mr N. D. Dasan price Rs. 4.

[illegible]

## రంగూను విషాదము

రెండుదినములు వీధులలో పోరాటము

జరుగుట

సెక్కండ్రు ఆంధ్రులు హతులగుట

హోటలలో పనివాండ్రగు ఆంధ్రులకును బర్మీయులకు ప్రారంభమయిన కలహము తీవ్రముగ యుద్ధముగ పరిణమించి రంగూను నగరము భీభత్స మొందించెను. దినమునకు నాలుగణాలు కూలి అధికము చేయుమని కోరుచు ఆంధ్ర కూలీలు 20 రోజుల క్రిందట సమ్మె కట్టినందున యజమానులు అంగీకరించిరి, 25 వ తేదీన సమ్మె ముగిసి ఆంధ్రులు పనిలో చేరిరి. తాత్కాలికముగ నియమింపబడిన ఉత్తరాది బర్మీయులను ఆంధ్రులు నిందించుటచే కలహము ప్రారంభించినదని కొందరందురు. మొదట ఆంధ్రులు అధికముగ నుండుటచే బర్మీయుల యిండ్లపై రాళ్లు రువ్వ క్రింద నీరు సమాపక కొట్టిరి. బర్మా పత్రికా కార్యాలయములలో దూరి గొప్ప నష్టము కలిగించిరి. పోలీసువారు వెంటనే వచ్చిరి. ఆంధ్రులు మాత్రము వీధులలో తిరుగుచున్నారు. పిదప బర్మీయులలో కొందరు చంపబడిరను అసత్య వదంతులు వ్యాపించి బర్మీయులు సుమారు 300 మంది లాఠీలు, బాకులు మున్నగు ఆయుధములతో మోటారు బస్సులపై వచ్చిరి. కూలీల కలవు జాతి [illegible]ముగ మారెను, బర్మీయులు ఆంధ్రులను వెదకి కొట్టుచుండిరి. ఆంధ్రులు క్రమేణ పారిపోయి యిండ్లలో దాగొనిరి. బర్మీయులు దూరవారంభించిరి. నగర వ్యాపారమంతయు కట్టు బడెను

రెండవనాటి చర్య

27 వ తేదీ మధ్యాహ్నమునకు రెండు చోట్ల కొట్లాట జరిగినట్లు తెలియవచ్చెను. బర్మీయులు భారతీయుల యిండ్లలో దూరి స్త్రీలను పురుషులను గాయపడమంటిని చంపివేసిరి. సాయంకాలము సరికి నగరము శాంతముగ నుండెను. ఉదయము తుపాకులు కాల్చుట వలన ఆర్గురు భారతీయులు చనిపోయిరని తెలియవచ్చెను. ఇప్పటికి 51 భారతీయుల శవములు పంచాయతీ విచారణకు వచ్చెను. మేజస్ట్రేటులు [illegible] చేయుచుండుటచే కోర్టులన్ని [illegible].

తుపాకులు కాల్చుట ప్రభుత్వ ప్రకటన

రంగూను గల భారతప్రభుత్వ ప్రకటన వెలువడినది దాని సంగ్రహము [illegible] సాధారణముగ [illegible] వచ్చిన [illegible] తాత్కాలికముగ నియమింప బడిన బర్మా [illegible] వెంటనే [illegible] [illegible], ఆంధ్ర కూలీలు బర్మీయులను [illegible] రెండు పక్షములవారు ఒంటరిగ [illegible] ప్రత్యర్థుల [illegible] కలహము ప్రారంభమయ్యెను [illegible] [illegible] నగరము [illegible] [illegible] [illegible] పోలీసువారు [illegible] తుపాకులు కాల్చి [illegible]

(గోప [illegible])

[illegible]

ఇట్లు

[illegible]

[illegible]

గారు ఒకసారి గుంపుపై అనేక గుండు ప్రేల్చవలసి వచ్చెను. అందుచే ముగ్గురు ఆంధ్రులు గాయపడిరి. వేరొకసారి గాయపడిన పోలీసు సబు ఇనస్పెక్టరును (బర్మీయుడు) కాపాడుటకై ఒక సార్జంటు ప్రత్యర్థులకాలుపై తుపాకి కాల్చెను, బర్మీయులు మోటారు బసులలో వచ్చి కొర్వ రంగము అనేకసారులు మార్చు చుండుట చేత పోలీసువారి వశముతప్పి పోయినది. క్రమేణ పోలీసువారు అల్లరి ప్రారంభమైన స్థలములో గోడపై బిట్టు నిలచి యున్నందున యిరుపక్షములవారు ఓరువ వీలులేక పోయెను. రాత్రి సరికి శాంతి నెలకొల్ప బడెను. బర్మీయులు ఆంధ్రుల యిండ్లలో దూరి కనబడ్డ వారందరిని కొట్టి చంపిరని తెలిసెను. సైనుధయము పోలీసువారు అన్నిచోట్లను కాపలా యుంచిరి. వ్యాపారము నిలచిపోయెను.

సైనుధయము బజారు వీధుల రెండింటిలో బర్మీయులు అనేక రకముల ఆయుధములు చేబూని వెడలి పొమ్మనగా నిరాకరించుటచేతను, ఆంధ్రులు పోలీసువారిపై రాళ్లు రువ్వుచుండుటచేతను పోలీసువారు తుపాకుల కాల్చవలసి వచ్చెను. బర్మీయులుహత్యలు గావించుట మానలేదు. యింకను కొట్లాటకూడ యున్నది. మిలటరీవారు సహాయము వచ్చిరి సైనికులు పోలీసువారు చేర్చుకొనబడిరి. పోలీసువారు కాపలా గాయుచున్నారు. ఇంక నేమి భయముండదు. కాని బర్మీయులకు ఆంధ్రులను గల ద్వేషము తగ్గలేదు. ఉదయమే ప్రా

## గ్రామ సమాచారములు

## District News)

### చిల్కమర్రి

విలేఖరి.

మా గ్రామము దేవరకొండ తాలూకాలో చేరినది. యిప్పుడు మా తాలూకాకు వచ్చిన తహశీలుదారు సాహెబు గారు చాలా మంచివారు. రైతులయందు సింపథీయగలవారు. వీరుకొంత కాలంవరకు మా తాలూకాలో వుండితే రైతులు బాగుపడుదురు. లేకపోతే చాలాకష్టమే ప్రాప్తమగును.

కొంత కాలము క్రింద ఈ గ్రామమును గూర్చి వార్తలు వ్రాసియుంటిని. జనులు సంఘముగ నేర్పడి తమ కష్టనిష్ఠురముల నాలోచించుకొనుచున్నారు. ఈ సంఘములో హిందువులు అని సంతోషముతో మెలగుచున్నారు

కొత్త పటేలుగారి తొందర

గ్రామములోని పోలీసు పటేలు అస్సలు యుబడిన యీ ప్రభుత్వ ప్రకటన ప్రకారము అస్పత్రిలో 208 గురు చేర్చబడిరి. వారిలో 20 మంది తుపాకుల దెబ్బల వారు 334 బయటనుండి చికిత్స బొందినవారు అస్పత్రిలో 33 గురు చనిపోయిరి. పంచాయతీ కోర్టుల ద్వారా మరణ వార్తల సంఖ్య యింకను తెలియలేదు.

దారు కొత్త పటేలు వీరియొద్దకు క్రమము చెప్పవలెను. వీరు యిద్దరు సంఘము భంగము చేస్తునని అనుటయే గాక, ప్రతి భావికి ఒక గడ్డి మోపు యివ్వమని జుల్మువెంట తీసుక వచ్చుట, మోకాకి యివ్వని తీరుకు మిమ్ములను ఖైదుచేయిస్తనని బెదరించుటం వెట్టిపనులు చేయుమని పనిపాటల వారలపై రైతులను బెదరించుట యే గాక లేనిపోని బాకీలు తెమ్మని బలవంతం చేయుచును మాటిమాటికి సంఘము భంగము చేస్తము అని, అతిమోస్యము చేయుచును, కొత్త కొత్వాలి పటేలుకు సరిగా వ్రాయరాదు యిటువంటి వారికి యేలీల సర్కారువారు అజ్ఞ యిచ్చిరో తెలియదు.

అస్సలుదారు కొత్వాలి పటేలు వి తమ్ముడు యిద్దరి జుల్ము చెప్ప నలవికాదు. ఇంతవరకు వీరికైన యెక్కువ దరఖాస్తు యివ్వలేదు. వీరినుంచి అందరు రైతులు విసికి పోవుచున్నారు. పై అధికారులు తెల్ల దొరల వద్ద మొరపెట్టుకొనుటకై పోదలచినారు.

మాలీ పటేలు పుత్రుని పేర పరంబోకు పట్టా చేసుకున్న దాని గురించి మహాశయా నల్గొండ అవ్వలు తాలుకదారు సాహెబు గారి వద్ద దరఖాస్తు యిచ్చి వుండిరి. అందు దర్యాప్తు గురించి మా తాలూకా తహశీలుదారు సాహెబు మాసెనగా వచ్చిన వారి పేర హుకుం అయ్యినది వారు దర్యాప్తు కోసము వస్తారు అని మాలీ పటేలు పుత్రునికి ఏ కొత్త పోలీసు పటేలు వ అస్సలుదారు కొత్వాలి పటేలుకు ముందుగా తెలియగనే, అరోజు దేవరకొండ అదాలత్ నుంచి ఒక చప్రాసి వచ్చివుండెను అరేడు ప్రజ యింటికి పొయ్యి సంగనములో [illegible] వారలను అందరినిపట్టుక పోగ అందులకు మోసము [illegible] చాల్పు[illegible] [illegible] [illegible] రైతులు యిండ్లల్ల వుండి తల్పులువేసికొని వుండిరి. యింక కొందరు రైతులు [illegible] స్వంతం పనులవిగాని పూరికి వెళ్లియుండిరి. ఇంతలో మా తాలూకా తహశీలుదారు సాహెబుగారు మా గ్రామము వచ్చిరి. పరంబోకు సర్వే నెం రు యెక్కడవని పట్వారిగారిని అడిగిరి. పరంబోకు వద్దకి వెళ్లిరి. యింతలో మాలీ పటేలుగారు వి పుత్రుడు వెంకటపతిగారు వీరి తమ్ములు యిద్దరు కొత్త పోలీసు పటేలుగారు వ పాత పోలీసు పటేలు గారు యేమేమో రైతుల పక్షమునకు [illegible] మంచిగా యిద్దరున్నారు [illegible] ప్రత్యక్షము చేసుకొని యేమి సంగతియో [illegible] అని పరంబోకు వద్దకి వచ్చే వరకు తహశీలుదారు సాహెబు పరంబోకు దర్యాప్తుగురించి వచ్చివారు అని తెల్సుకొని వారు యీ విధ మొరపెట్టుకొనిరి.

అయ్యా, సర్కారు,

మా గ్రామములో [illegible] భూములేమి యీ పరంబోకు [illegible] దగ్గరవున్నది యీ మాలీ పటేలు-గారి కొడుకు పేర పట్టా చేయించుకున్నారు. ఇట్టి స్థలములో పనిని వారలను కొల్చుచున్నారు [illegible]. యిది తప్ప దగ్గర సర్కారు భూమిలేదు. యింతవరకుయిందు పశువులు మొదలగు ప్రాగటం గురించి వాగుకు పోగలవు. రైతులకు చాలా కష్టము వున్నది. యిది యిప్పుడు పట్టా అయ్యిన భూమి గాకుండా పశువులకు త్రోవలు లేదు. అని మొరపెట్టుకుంటిమి. కాని యేమి ప్రాప్తిస్తో ఇంకను తెలియదు.

మా గ్రామ [illegible] పెద్ద కష్టము ముఖ్యముగా నోపుకలేని రైతులు వివాదమును [illegible], జనులు విసికి పోవుచున్నారు. పై అధికారులు, తెల్ల దొరల వద్ద మొరపెట్టుకొనుటకై పోదలచినారు.

# Wanted.

Candidates desiring to serve in Government, Railway and Canal Departments. Full particulars and Railway Fare Certificate on 2 annas Stamps apply under registered cover to,

Imperial Telegraph College
Nai sarak, Dehli.

---

## వైష్ణవులకు ముఖ్య పారాయణ గ్రంథము

కృష్ణానందలహరి సంస్కృతశ్లోకముతో శ్రీ శ్రీ శ్రీ వాసుదేవానందసరస్వతీ స్వాములుంగారు రచించియున్నారు

ఇది ప్రాచీన గ్రంథము

ఈ శ్లోకములను మేము అచ్చువేయించియున్నారము. వీనికి తెనుగు పద్యముల తర్జుమాను గూడ చేయించి యున్నాము. సుప్రసిద్ధ పండితులను ఉభయ భాషా నిపుణులను వగు బ్రహ్మశ్రీ వి. సూర్యనారాయణ శాస్త్రులవారు ఈ పద్యములను రచించినారు. శ్లోకములను పద్యములను శాకహారోచెర్చ ముద్రించినాము.

కొలది ప్రతులు మాత్రమే

వెల.　　౦_౨_౬.

వలయువారు వెంటనే ౦_౩_౬ టప్పాటికెట్లు (స్టాంపులు) పంపిన వారికి గ్రంథమును బుక్కుపోస్టుద్వారా పంపుదుము.

గోలకొండ పత్రికా కార్యాలయము

ప్రూపుబజారు దక్షిణ హైదరాబాద

---

## మీకు సౌఖ్యము కావలెనా?

ఈ ప్రపంచములో ప్రతి మానవుడును సంతోషముగ నుండవలెనని కోరుకొనుచుండును నిజముగా సౌఖ్యమును పొందవలెనంటే మనము ఆరోగ్యముగా నుండవలెను. అట్టి ఆరోగ్యమునకై

## ఆతంక నిగ్రహ మాత్రలు

వాడుడు. వేనవేలు ప్రజలుకూడి సౌఖ్యము ననుభవించుచున్నారు. ఒకసారి వాడి చూచినగాని మీకు బోధపడదు. ౩౨ మాత్రలుగల డబ్బి ౧కి రు ౧_౦_౦ వివరములకు ఉచితముగా పంపబడు మా పుస్తకమును ౧౫౦౦ చూడుడు

వలయువారు:—

ఆతంక నిగ్రహ ఫార్మసీ
౨౬ బ్రాడ్వే మద్రాసు,
ఏజంటు:—N. పద్మరాజు.
రెసిడెన్సీ రోడ్ కాచిగూడ

---

## ఆంధ్ర బుక్కు డిపో

| | |
|---|---|
| కృష్ణాజిల్లాసంఘ సప్తమాంధ్రప్రతిక సంII చంII | ౬_12_0 |
| సమదర్శిని అక్షరాపత్రిక సంIIచందా | 6_16_0 |
| కృష్ణా పత్రిక సంII చందా | 4_12_0 |
| పంచపది ద్వితీయగుణ దీపిక. | 2_8_0 |
| హిందూలా. ధర్మశాస్త్రము. | 7_8_0 |
| నిత్యానుసంధానము టీకాతాత్పర్యము. | 5_2_0 |
| హైలపర బాలభారతీసమాజ సావిత్రి | 1_0_0 |
| ఆత్మకథ మహాత్మా గాంధీగారిజీవితము | 1_4_0 |
| ఆంధ్ర వాఙ్మయసూచిక, ముద్రిత ముద్రిత గ్రంధముల పట్టిక | 3_12_0 |

ఇంకను ఇంగ్లీషు, ఉర్దు, స్కూలు పుస్తకములును, సమస్త గ్రంథములును దొరుకును. పుస్తకములను వి. పి. గా పంపగోరువారు సగము పైకము ముందుగ మనియార్డరు ద్వార పంపవలయును. పుస్తకములకు వ్రాయువారు జవాబుకార్డు వ్రాయవలయును.

నా. గౌరీశంకరవర్మ అండు కో
666 రెసిడెన్సి, పెద్దగడియారం చౌరస్తా దగ్గర
హైదరాబాదు (దక్కన్)

---

## సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా లిమిటెడు

హెడ్ ఆఫీసు:—బొంబాయి

ఇండియాయందలి ప్రతి ముఖ్య పట్టణములలో శాఖలుకలవు.

స్థానిక శాఖలు:—హైదరాబాద, సికింద్రాబాద

కరెంటు డిపాజిట్సు:—లెక్కలు కల్దారు, హాలీ సిక్కా రూపాయలలోను ముల యందును వ్రాయబడి యున్నవి. చెల్లుబడి మరియు మిత్తి యివ్వబడును. ఎవరైనను రెండు నాణెములయందును లెక్కలుంచు కొనవచ్చును.

సేవింగు బ్యాంకు డిపాజిట్సు:—

లెక్కలు కల్దారు, రూపాయలయందును హాలీ సిక్కాముల యందును ఉండును వడ్డీ నూటికి సంవత్సరమునకు ౩౼౮ రూప్యములివ్వబడును. చెల్లుబడి మొత్తమునకు సంIIనకు నూటికి 4 రూII వడ్డీ ఎవరైనా రెండు నాణెములయందును లెక్కలుంచుకొనవచ్చును.

ఫిక్సెడ్ హారు డిపాజిట్సు:—

నిలువ బెట్టబోవు మొత్తములు ఎల్లప్పటికైనను లేక కొంతకాలమునకైనను నుంచునట్టివైనను ఉంచుకొనబడును. ఇవి రెండు విధముల నాణెముల యందుండవచ్చును. వీని వడ్డీ బాపతులు కంపెనికి వ్రాసి తెలుసుకొనవచ్చును.

లోన్సు, ఓవర్ డ్రాఫ్టన్సు, క్యాష్ క్రెడిట్లు:—

తగిన జమానతు మీద అందరికి తగిన వడ్డీ ప్రకారమివ్వబడును.

స్టర్లింగ్ డ్రాఫ్ట్సు టెలిగ్రాఫిక్ ట్రాన్స్ఫర్సు:

నేరుగా హైదరాబాద నుండి యిమ్మాటి చేయబడును.

బంగారు కడ్డీలు: 10 తులముల లేక 5 తులముల బరువు కలవియు చక్రవర్తిగారి మింటు మార్కుగలవి అమ్మబడును.

సేఫ్ డిపాజిట్: ముద్రవేసిన పంపిన పైకమును జవహరాతులును భద్రముగా నుంచుట కొరకు పుచ్చుకొనబడును. వాని మీద వడ్డీ రాబట్టబడును.

ప్రతి విధమైన బ్యాంకు కార్యములు జరుపబడును.

---

## కాలేరు క్రిష్టయ్య అండు బ్రదర్సు

శ్రీ క్రిష్ణా సోపు ఫ్యాక్టరీ
సికింద్రాబాదు


సబ్బులు. స్వదేశీ సబ్బులు!! సబ్బులు.

నిజాం రాష్ట్రమందు తయారగు సబ్బులు స్వదేశీ పరిశ్రమలను ప్రోత్సాహ పరచుడు. నాణ్యమందు, చవుకయందు, మురికి పోవుట యందు విదేశీ సబ్బులను మించినవి.

శ్రీకృష్ణ సోపు, లక్ష్మి, సన్ బ్రయిటు, మూన్ లయిటు, దక్కను. కొవడి, వాసన సబ్బులు ముఖ్యమయినవి.

కాలేరు క్రిష్టయ్య అండ్ బ్రదరు. అని రకముల నిప్పు పెట్టెలు. సిగరెట్లు, ఒప్పరమెట్లు, బిస్కట్లు. లేసులు, లక్క, క్రెపిన్, దారము, పటాసులు, మొదలగు సామానులు దొరకును.

Caler Kristayya & Sons



## క్రొత్త విత్తనములు

పలు విధములైన కూరగాయల పుష్ప విత్తనము లమ్మబడును. మరియు తోటల గురించి సలహా నిచ్చెదము. ధరల పట్టిక ఉచితముగా పంపబడును.

ఎం. ఆర్. వీరరాఘవయ్య ఎఫ్. ఆర్. ఎచ్. ఎస్. (లండన్) తోట వ్యవసాయ నిపుణుడు.
ది. హాయినరు హార్టికల్చరల్, ఇనిస్టిట్యూట్ ౧౫, రెసిడెన్సీ పెద్ద పోలీసు స్టేషన్

---

## గోలకొండ పవర్ ప్రెస్సు

క్రొత్త ఇంగ్లీషు టైపును మేము తెప్పించి యున్నాము. క్రొత్త ప్రెస్సులు మిషనుకూడ తీసుకొని యున్నాము. కావున మా దగ్గర తెనుగు, ఇంగ్లీషు అచ్చుపనులు చాల సుందరముగా, సరసముగా సకాలమునకు చేసి యియ్యబడును. బ్లాకు ప్రింటింగు పనులు చేయబడును.

పెండ్లి పత్రికలు, లెటర్ హెడ్లు, జాబుపనులు, నోటీసులు, పుస్తకము పనులు చేయబడును.

మీ ఆర్డర్లు వెంటనే పంపుడు
మేనేజరు
గోలకొండ పవర్ ప్రెస్సు
ప్రూపుబజారు హైదరాబాద దక్కన్

---

బాడుగకు మోటారు బస్సులు లభించును. కరీం మోటారు టాక్సి నం.౫౫౬ నాంపల్లి హైదరాబాద స్టేషన

---

## బ్రాహ్మణ సుదర్శన హోటలు

(Sudershan Hotel)

అఫ్జల్ గంజి హైదరాబాద

విశాలమైన గదులు, పరిశుభ్రమైన రుచికరమగు భోజనము, నగరమునకు ముఖ్యమగు ఆఫీసులు, కార్యాలయములు, వాసనశాలలు, మార్కెట్టులు, బజారులు మొదలగునవి అందుబాటులో గలవు. ఒకసారి దర్శించిన అన్నియు విశదముగా గలవు, ధరలు అతిచౌక. వెంటనే వివరములు కనుగొనుడు.

మేనేజరు.

---

## జెనిథ్ ద్రాక్షాసవ

ఈ ద్రాక్షాసవము ఆయుర్వేద శాస్త్ర ప్రకారముగా తయారు చేయబడినది. క్షయరోగము, ఉబ్బసము. దగ్గు, రొమ్ముకొప్పి, జలుబు, అజీర్ణము, మలబద్ధకము, వాంతులు, కడుపు నొప్పులు, మొదలగు రోగములకిది ప్రతీకారము. చిన్న పిల్లల దగ్గు జబ్బులకు యిది అమోఘము. సులభమైనది రోజుకు తీసుకొనవచ్చును. ఆరోగ్యము కలిగించును. ఆకలి పుట్టించును. ఉపయోగించు విధము.


పెద్దవారలకు ౪ నుండి ౮ చెంచాల వరకు
చిన్నవారలకు ౨ ,, ౪ ,,

భోజనానంతరము నీటిలో కలిపి దినమునకు రెండు లేక మూడు సారులు ఉపయోగించవలయును.

౧౪ ఔన్సుల వెల

రు. ౧_౧_౨_౦ (కల్దారు)
౧ ,, ,, ౧_౪_౦ ,,
౪ ,, ,, ౦_౧_౨_౦ ,,

ప్యాకింగు వి. పి. ఖర్చులు వేరు.




Zenith Drakshusau

ది జెనిథ్ కెమికల్ వర్క్సు
(ప్రిన్సెస్ స్ట్రీటు, బొంబాయి నెం. ౨

ఏజెంటు:— హరివంత్ మన్నేకర్, రెసిడెన్సి రోడు, హైదరాబాద దక్కన్.

## కొళ్లు కుబూలియ్యతులు

మావద్ద [illegible] గోలకొండ ప్రెస్, హైదరాబాదు.

## విలేఖకులు కావలెను.

ప్రతితాలూకా నుండియు మా పత్రికకు వార్తలు పంపుటకై విలేఖకులు కావలయును. అభిలాష కలవారు మాకు తమ విలాసము తెలుప గలరు.

సంపాదకుడు
గోలకొండ పత్రిక



## గోలకొండ పత్రిక

త్రూపు బజారు హైదరాబాదు దక్కన్.

సంవత్సరము చందా రు. ౭—౦—౦
అర్ధ ,, ,, ౩—౧౨—౦
విడి పత్రిక ౦—౧—౦

Printed and Published by G Ramakrishna Reddy at Golkonda Power Press, Hyderabad, Dn. Editor K. Balakrishna Reddy.